

మేడమెట్ల కింద గుమ్మానికి బిగించి వున్న స్విచ్ నొక్కేసరికి పైన బజర్ మ్రోగింది. తలుపు తెరచుకుంది. పనిమనిషిలా వుంది –

'ఒవురు కావాలి బాబూ ?' అంది.

'మాష్టారున్నారా ?' నా ప్రశ్న.

'పెదబాబుగోరా ?' ఎదురు ప్రశ్న.

అవునన్నట్టుగా తలూపేను. లోపలికొచ్చి కూర్చోమంది. మెట్లెక్కి ముందు హాల్లోవున్న సోఫాలో కూర్చున్నాను. రెండు నిమిషాలు గడిచేయి. తెర తొలగించుకుంటూ మాష్టారొస్తున్నారు. అంత వృద్ధాప్యంలో కూడా ఎంతో ఆరోగ్యంగా వున్న మాష్టారు నన్ను చూసి –

'నువ్వుటోయ్ ! విరించి అంటే ఎవరు చెప్మా అనుకున్నాను. జ్ఞాపకం రానేలేదు. ఎన్నో సంవత్సరాలైందేమో నిన్ను చూసి, ఎక్కడా మనస్సుకి తట్టనేలేదు. మరోలా అనుకోకుమీ ! నీ ఐడెంటిటీ చెప్పగానే మా వాడు అదిరిపోయేడుట. నువ్వో పేషెంటువేమో అనుకున్నాట్ట మొదట మా వాడు. నువ్వు మధ్యాహ్నం వస్తావనీ, తప్పకుండా ఇంట్లో వుండమనీ చెప్పేడు.'

అభిమానంతో ఆయన చెయ్యి నా శిరస్సుమీద వెయ్యగానే ఆయన కళ్ళు చెమర్చేయి. నా కళ్ళూ చెమర్చేయి.

"ఏమిటి కథ ? ఎక్కడున్నావు ? ఏం చేస్తున్నావు ? పేర్లు జ్ఞాపకం రావడంలేదు గాని – జడ వేసుకొని వొచ్చేవాడో పంగనామాల ఆచారి – మరో లుంగీ అయ్యరు – మీ ముందున కూడదుగాని నాలాంటి లెక్చరర్లు గర్వించదగ్గవాళ్లు మీరంతా."

ఆయన పుత్ర వాత్సల్యంతో నా వీపుమీద రాస్తూ చెప్పుకుపోతున్నారు.

నేను చేతిలోని హేండ్ బ్యాగ్‌లోంచి ఒక కాగితం తీసి ఆయన కందించాను. అది సుమారుగా శిథిలం అయిపోయి, కేవలం మాసికలమీద నిల్చివుంది. ఆయన దానిని జాగ్రత్తగా అందుకొని చూసేరు. ఎన్నో సంవత్సరాల క్రితం ఆయన నా కిచ్చిన టెస్టిమోనియల్ అది.

ఆయన ముఖంలో ఆనందం, అభిమానం, వాత్సల్యం ఏవేవో, ఎన్నెన్నో అనుభూతులు రెప రెప మారిపోతున్నాయి. నా దగ్గిరగా జరిగి నన్ను కావిలించుకున్నారు.

'ఎంత భద్రంగా దాచిపెట్టేవు !' ఆయన గొంతు గద్గదికం అయింది.

'నేను స్టేట్‌బ్యాంక్ ఉద్యోగానికి వెళ్లేటప్పుడు మీరిచ్చేరు మాష్టారూ !'

'అయితే స్టేట్‌బ్యాంక్‌లో వున్నావన్నమాట.'

'లేదు మాష్టారూ ! ఆ వుద్యోగం రాలేదు. పరీక్ష బాగానే రాసేను. కాని తీగల బేరంలో ఆగలేక పోయాను.'

ఆయన నవ్వేరు.

'అయితే మీ ఆశీర్వచనంవల్ల అంతకంటె మంచి వుద్యోగంలోనే చేరేను.'

వివరాలన్నీ చెప్పేను. ఆయన ఎంతో సంతోషించేరు.

'నీకు జ్ఞాపకం వుందోయ్ ? ఎం. ఏ. అనే ఒకతనుండేవాడు. నీకు కొంచెం సీనియర్ అనుకుంటా ?'

'నాకు తెలియకపోవడం ఏమిటి మాష్టారూ ఎం. ఏ. చిన్నప్పటి నుంచీ స్నేహితులం. సెకెండ్ ఫారం చదువుతూండగా స్కూళ్ల ఇనస్పెక్టరు అతని అసాధారణమైన తెలివితేటలకి ఆశ్చర్యపోయి 'నీ పేరేమిటి బాబూ' అన్నాట్ట. ఎం. ఏ. మూర్తి అంటే మారుతి ఆనందమూర్తి అని జవాబిచ్చేట్ట. అంతే – 'ఎం. ఏ. !' చాలా బాగుంది నీ పేరు అని ఆయన రెండుసార్లు అన్నాట్ట. ఎం. ఏ. అతని సార్థక నామం అయిపోయింది.'

మాష్టారు సులోచనాలు సవరించుకొని తిరిగి అన్నారు.

'అలాంటి గొప్ప స్టూడెంటుని నా సర్వీసులో అప్పటివరకూ చూడలేదు. ఎంత గ్రస్పింగ్‌శక్తి ! ఎంత ధారణ ! అతని తెలివితేటలు నిజంగా

సబీనా! సబీనా!

న్యూఢిల్లీలో జరుగుతున్న 8వ అంతర్జాతీయ చలన చిత్ర ప్రదర్శనపోలో నాలుగవ రోజున ప్రదర్శింపబడిన 'సబీనా' అనే హాట్ చిత్రం కొంత గందరగోళాన్ని సృష్టించింది. ముందుగా అందజేయబడిన సంక్షిప్త కథాసారం ప్రకారం స్పెయిన్‌లో వున్న ఒక గుహలో 'సబీనా' అనే పేరు గల ఓ డ్రాగన్ పురుషుల నాకర్షించి — వారితో కామవాంఛ తీరిన వెంటనే వారిని చంపేస్తూ వుంటుందన్న ఒక్కటి పురాణం వుంది. ఐతే ఆ డ్రాగన్‌చేత ఓ వంద సంవత్సరాల క్రితం చంపబడ్డ ఓ బ్రిటిష్ రచయిత మరణానికి సంబంధించిన వివరాలు సేకరించడానికి ఆ గుహ ప్రాంతంలో వున్న చిన్న గ్రామానికి ఇద్దరు బ్రిటిష్ కవులు వస్తారు. చిన్నతనంలో మంచి మిత్రులుగా వుండే వీళ్ళిద్దరూ మనస్పర్థలు పెంచుకోడం జరుగుతుంది. ఆ గ్రామంలో విభిన్న మనస్తత్వం గల ముగ్గురు అందమైన యువతులతో వీరికి పరిచయం జరగడం, ఇద్దరూ ఒకరిమీద ఒకరు ఈర్ష్య, ద్వేషాలు పెంచుకోడం — చిట్టచివరికి ఆ గుహలోనే ఆశ్చర్యకరంగా మరణించడం ఈ కథలోని సారాంశం.

చిత్రీకరణలో ఎక్కడా అసభ్య శృంగారంగానీ, నగ్న దృశ్యాలుగానీ, క్రూర సన్నివేశాలుగానీ లేవు. ఐతే ఎవరూ వూహించనంత ఆకర్షణ పెరగడంతో టిక్కెట్లు విపరీతమైన ధరల్లో బ్లాక్‌లో అమ్ముడుపోయాయి. ఈ చిత్రాన్ని విజ్ఞాన్ భవన్‌లో 6వ తేదీ సాయంత్రం చూపించినపుడు విపరీతమయిన జనం రావడంవలన, ప్రత్యేక ప్రతినిధులు, ప్రత్యేక ఆహ్వానితులు అధిక సంఖ్యలో రాడంవలన ప్రెస్ డెలిగేట్స్‌కి, హాల్లోకి ప్రవేశం లభించలేదు. పోలీసులు లాఠీలతో జనాన్ని [ప్రెస్ డెలిగేట్లను] వెనక్కి తరిమేశారు. షాన్ చిత్రంలో నటించిన కులభూషణ్ కర్బందాను ఓ పోలీసు ఒక్క వూపుతో వెనక్కి తోయడంతో అతను మెట్లమీంచి పడిపోవల్సి వచ్చింది. రీడర్స్ డైజెస్ట్ ఎడిటర్, హిందూస్థాన్ టైమ్స్ కరెస్పాండెంట్ మొదలయినవారుకూడా పోలీసు లాఠీల రుచి చూడక తప్పలేదు.

[సత్యప్రభ]

పీరి పీడ

అసాధారణం. పైగా ఎంత నమ్రత! ఎంత సత్ప్రవర్తన! అతనెక్కడున్నాడురా? ఏం చేస్తున్నాడూ?'

మాష్టారు ఆత్రుతగా ప్రశ్నించేరు. నా గుండె క్రుంగిపోయింది. ఏం జవాబు చెప్పను? చెప్పేను చివరకి —

'లేడు మాష్టారూ అతను!' నిట్టూర్పుతూ జవాబిచ్చేను.

'అంటే! ఏమైంది అతనికి?'

'అంతే మాష్టారూ!' తల దించుకున్నాను.

వలి పిడుగులాంటి నా సమాధానానికి ఆయన హృదయం అతలాకుతలం అయింది. వడగాడ్పు వంటి ఒక నిట్టూర్పు విడిచేరాయన. ఒక్క నిమిషం మౌనం వహించి ఆయన తిరిగి అన్నారు —

'ఎం. ఏ. యూనివర్సిటీకి ఫస్టొచ్చేడు బి. యస్‌సి. లో. కారణం నాకు తెలియదుగాని సుమారు ఒక నెలవరకూ అతను తన పై చదువు గురించి ఆలోచించలేదు. ఒకనాడు హడావిడిగా నా దగ్గరకొచ్చేడు —

'మాష్టారూ! ఎం. యస్‌సి. చదవాలని వుంది. కాని ఇప్పటికే చాలా కాలాతీతం అయిపోయింది. సీటు బహుశా ఎక్కడా దొరకదు. ఏం చెయ్యాలో తోచక మీ దగ్గిరకొచ్చేను.'

'నీకు సీటు దొరక్కపోవడం ఏమిటి చెప్పూ! అలహాబాదులో నా ఫ్రెండు ప్రొఫెసర్ చూడామణి వున్నాడు. అతనికో లెటరు ఇస్తాను. తీసికెళ్ళు' అన్నాను నివ్వుతూ. ఎం. ఏ. కాశీ విశ్వవిద్యాలయంలో ఎం. యస్‌సి. చదివేడు. విశ్వవిద్యాలయానికే ప్రథముడుగా పాసయేడు. అంతేకాదు — ఇదివరకటి రికార్డు లన్నింటినీ మించిపోయేను. ఇంతలో మరో ఎసైన్‌మెంటుమీద నేనా కాలేజీ విడిచి వెళ్ళిపోయాను.'

తరువాతి కథ ఏమిటన్నట్టు ఆయన ప్రశ్నార్థకంగా ముఖం పెట్టేరు. నేను చెప్పనారంభించేను—

ఎం. ఏ. నాకంటె రెండు క్లాసులు ముందు. కాలేజీ పుస్తకాలెప్పుడు చదివేవాడో తెలిసేదేకాదు. అతనికి నాటకాలన్నా, నవలలన్నా చాలా ఇష్టం. కన్యాశుల్కం గమ్మత్తుగా విరగబడి నవ్వుతూ చదివేవాడు.

ప్రతిరోజూ తెల్లారగట్ల నాలుగింటికి యిద్దరం బయల్దేరి సుమారు మూడు మైళ్ళ దూరాన వున్న కంటోన్మెంటు వరకూ ఇటించి పరిగెట్టుకుంటూ పోయి, తిరిగి నడిచివొచ్చేవాళ్ళం. అతనిది మాంచి ఆరోగ్యం. తెల్లగా, బొద్దుగా వుండేవాడు. కమ్మెమ్ముల తీసిన కండలప్రభ, అఖండమైన తెలివితేటలు, మాంచి స్నేహబుద్ధి అతనిది.

ఉదయాన్నే స్నానం చేసి చల్ది అన్నం, తెలక పిండి వడియాలు నంచుకొని తినేవాడు. కాఫీలాంటి అలవాట్లు లేనేలేవు. అతని విద్యార్థి జీవితం అలా గడిచింది. అన్నట్టు అతనికి బాల్ బ్యాట్‌మింటన్ ఎంతో యిష్టం. రెండు చేతులోత్తూ ఆడేవాడు. సవ్యసాచి అనేవాళ్ళం చప్పట్లు కొట్టి నవ్వుతూ. అతనూ నవ్వేవాడు. యింకా హుషారుగా ఆడేవాడు.

కాశీ నించి రాగానే అతనికి ఉద్యోగం అయింది. ఏ కాలేజీలో తను చదువుకున్నాడో, ఆ కాలేజీలోనే, ఆ క్లాసులకే పాఠాలు చెప్పనారంభించేడు. మొదటి రోజున అతను క్లాసుకు రాగనే బోర్డుమీద పెద్ద అక్షరాలతో 'ఎం. ఏ. గారికి సుస్వాగతం' అని రాసి వుంది. ఆయన ఒక్కసారి బోర్డువైపు, విద్యార్థుల వైపు చిరుమందహాసంతో చూసేరు.

'ఎవరా ఘనుడు?' అతని ప్రశ్న.

సమాధానం లేదు. పిన్ను నేలజారితే వినిపించేటంత నిశ్శబ్దం ఆవరించింది.

'పరవాలేదు చెప్పండి' తిరిగి ప్రశ్నిస్తూ బెంచీల దగ్గిరంగా నడుచుకుంటూ వెళ్ళేడు. ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు బిక్కు బిక్కు మంటూ.

చివరి బెంచీలోంచి ఒక బ్రైట్ స్యాంటు లేచి నించున్నాడు. ఏదో సందేహం — ఏదో భయం. మాట రాలేదు.

'చెప్పూ!'

'ఇది మా అందరి అభిమతం మాష్టారూ! నేను చొరవ తీసుకున్నాను. మిమ్మల్ని అలా పిలవడమే మేం మిమ్మల్ని గౌరవించడం. ఏ సంక్షిప్త నామంతో మీరు ఈ కాలేజీకి, కాశీ విశ్వవిద్యాలయానికి ఘనత సంపాదించి పెట్టేరో, ఆ పేరే మా అందరికీ యిష్టం' అన్నాడు.

'మీ అభిప్రాయం మంచిది కావొచ్చు. కాని ఎప్పుడూ ఇటువంటి పని చెయ్యకండి' నవ్వుతూ మందలించేడు.

మట్టి బొమ్మల్లాంటి విద్యార్థుల్ని తీర్చిదిద్ది, మాణిక్యాలుగా రాణింపజేసేవాడు. అలా గడిచింది కొంతకాలం.

'సుందర!' నిజంగా చక్కదనాల చుక్క... ఎం. ఏ.కి వేలువిడిచిన మేనమామ కూతురు. ఈడూ జోడైన ఈ జంట నిజంగా జంట అయేరు.

నేను తరచుగా ఉదయంవేళ వాళ్ళింటికెళ్ళేవాడిని. తలుపు తట్టి ఎం. ఏ. అని పిలిచేవాణ్ణి. గబగబ వొచ్చి తలుపు తీసేది సుందర.

(33 వ పేజీ చూడండి)

దేశాల మధ్య నూనె గొట్టాలు

సోవియట్ యూనియన్‌లో గత పదిహేను సంవత్సరాలలో సహజ వాయువు ఉత్పత్తి నాలుగురెట్లు, నూనె ఉత్పత్తి మూడురెట్లు పెరిగింది. ఈ నూనె, సహజవాయువు ఉత్పత్తి దేశ అవసరాలకు తోడ్పడమే గాక, ఇందులో గణనీయమయిన భాగం విదేశాలకు సరఫరా అవుతూ వుంది.

నూనె, సహజవాయువుల గొట్టపు మార్గాల విస్తృత వ్యవస్థను సోవియట్ నిర్మించింది. వీనిలో అత్యంత ముఖ్యమయినది ట్రాన్స్ — యూరోపియన్ గ్యాస్ మార్గం. ఈ మార్గం ద్వారా సోవియట్ సహజవాయువు తూర్పు యూరప్‌లోని అనేక దేశాలకు, ఆస్ట్రియా, ఇటలీ, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు దేశాలకు సరఫరా అవుతూ వుంది.

చాలా పెద్ద నూనె రవాణా గొట్టపు మార్గాలలో 6,000 కిలోమీటర్ల పొడవుగల 'ద్రూజ్బా' గొట్టపు మార్గం ఒకటి. దీని ద్వారా ఓల్గా ప్రాంతం నూనె హంగరీ, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్, జెకోస్లొవాకియాలలోని నూనెశుద్ధి కర్మాగారాలకు, బాల్టిక్, నల్ల సముద్రాలలోని రేవులకూ ప్రవహిస్తుంది.

మూడు సంవత్సరాల క్రితం నిర్మితమయిన ''సోయూజ్'' గొట్టపు మార్గం ద్వారా సాలీనా 28,000 మిలియన్‌ల ఘనపు మీటర్ల సహజ వాయువు సరఫరా అవుతుంది. ఈ గొట్టపు మార్గం ప్రపంచం మొత్తంలోనే అతి పెద్దది. దక్షిణ ఉరాల్స్ నుండి పశ్చిమ సరిహద్దువరకూ, సోవియట్ యూనియన్ దాటే యీ బ్రహ్మాండమయిన గొట్టపు మార్గ నిర్మాణంలో బల్గేరియా, హంగరీ, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్, జెకోస్లొవాకియాలు పాల్గొన్నాయి.

''సియానివెసనేరా'', ''బ్రాత్స్త్వో'' గొట్టపు మార్గాల ద్వారా కూడా సోవియట్ సహజ వాయువు యూరప్ దేశాలకు సరఫరా అవుతూ వుంది. ★

నీలి నీడ

[22 వ పేజీ తరువాయి]

ముత్యాల కోవెలాంటి పలువరుస సుందర ముఖారవిందానికి మెరుగులు దిద్దుతూంటే, సింగారాలొలికి పోయేలా నవ్వుతూ 'రండి, రండి, కూర్చోండి. మీ ఫ్రెండు చద్దిఅన్నం సేవిస్తున్నారు' అనేది అమాయకంగా.

'ఇంకానా ?' నా ప్రశ్న.

'హయ్యో ! మీరుట్టి అమాయకులు. అడగండి వారినే. అడిగి దాని రుచి తెలుసుకొండి. అన్నట్టు మీరూ మీ ఫ్రెండులాగే కాఫీ తాగరేమో. ఉండండి ఒక్కక్షణం' అంటూ ఆవిడ లోపలికి పరిగెత్తింది.

కొంపతీసి తరవాణీ తేదుగదా అనుకున్నాను. రెండు నిమిషాల్లో ఒక గ్లాసుతో వేడి వేడి పాలు తెచ్చింది.

'చంపేశారు ! కాఫీ తెస్తారేమో అని ఆశ పడ్డాను.'

ఆవిడ బిక్కమొహం పెట్టి చేయి వెనక్కి తీసుకోబోయింది.

'పరవాలేదు లెండి' అంటూ గ్లాసు అందుకున్నాను.

అతని అలవాట్లు చిన్నప్పటి నుంచీ నాకు తెలుసు. చిన్నప్పుడు అతనికేదో పెద్ద జబ్బు చేసిందిట. వాళ్లతండ్రి అబ్బులు ఆయుర్వేద వైద్యం చేయించేడుట. ఎలభై లంఖణాల తరవాత, ముప్ఫై కఠిన పత్యాల తరవాత ఎం. ఏ. బ్రతికి బైటపడ్డాడు. కాని మామూలు బలం చాలారోజుల వరకూ రాలేదు. వైద్యుడు సూచించగా ప్రారంభించేడు చద్దిఅన్నం, పుల్లిపాయ వగైరా. అంతే — నెల్లాళ్ళకల్లా ఉక్కు గుండులా తయారయేడు. చిన్నప్పటి ఆ కథే కంటిన్యూ అవుతూంది.

అబ్బులు నిజంగా పాతకాలపు వాడు. అతను ఆరోగ్య శాఖలో పనిచేసి రిటైరయ్యాడు. రిటైరవడానికి ఒకటి రెండు సంవత్సరాలకు పూర్వం అతనికి బ్రహ్మచెముడు పట్టుకుంది. ఒక రబ్బరుగొట్టానికి ఒకవైపు కిరసనాయిలు గల్లాలాంటిది బిగించి, రెండోవైపు చెవిలో పెట్టుకొనేవాడు. ఎవరొచ్చినా గల్లాలో మాట్లాడమనేవాడు. ఆయన ఎంతో మంచివాడు. మర్యాదస్తుడూను. చాలా చాదస్తుడు. ప్రవహించే జలం, గోక్షీరం నిత్యం సేవిస్తే పక్షవాతం మొదలైన పెద్ద జబ్బులు దగ్గరకి చేరలేవని ఆయన నమ్మకం. భార్య మహాలక్ష్మి ఆయన్నే అనుసరించేది. మందార అత్తగారి అడుగుజాడల్లో నడిచేది. ఎం. ఏ. తరవాణీ బాపతు కదా. ఇంట్లో అంతా టీ టోట్లర్సే అన్నమాట.

మాష్టారూ ! మీకు తెలుసునో తెలీదో ఎం. ఏ. సైన్సు పత్రికలకి వ్యాసాలు రాస్తూండేవాడు.

నాకు తెలియకపోవడమేం. ఒకసారి నాకో రీ ప్రింటు పంపించి అభిప్రాయం రాయమన్నాడు ప్రత్యేక ప్రాభవం గల అతని రచన నాకెంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించిందనిన్నీ, అతనికి ఖండాంతర ఖ్యాతి రావాలనీ ఆశీర్వదిస్తూ రాసేన.

ఆ మాటలంటూంటే మాష్టారి హృదయం పొంగి ప్రవహించింది.

విద్యార్థుల ప్రోద్బలంమీద అతను అప్పుడప్పుడు గొప్ప గొప్ప వ్యాసాలు రాసి పత్రికలకి పంపేవాడు. కాని పరమ బద్ధకిష్టు. అనుకున్నట్టుగానే అతని వ్యాసం ఒకటి ఫ్రెంచి సైన్సు అకాడమీ దృష్టిలో పడింది. పరిశోధన నిమిత్తం ఫ్రాన్సు రమ్మనమని వాళ్లు ఎం. ఏ.ని ఆహ్వానించేరు. విద్యార్థులు, మిత్రులూ ఎంత ప్రోద్బలం చేసినా ససేమిరా అతను వెళ్లలేదు.

మందార అతని కెదురుగా నించొని సిగ్గుతో అంది — 'కొత్త కాపురం అని సందేహిస్తున్నారేమో ! మరేం పరవాలేదు. ఒక్క సంవత్సరంకదా. వెళ్లిరండి. అభ్యంతరం లేకపోతే నేనూ వొస్తా.'

'ఆ వాతావరణం, ఆ అలవాట్లూ మనకి సరిపడవు.' టకా టకీమని జవాబు చెప్పేడు.

మందార నవ్వి వూరుకుంది.

మరి కొన్నాళ్లకి ఆ సంస్థ కోరికపైనే ఒక గొప్ప పరిశోధనా వ్యాసం రాసి పంపేడు. దానికి ప్రతిఫలంగా డాక్టరేట్, నేలమీద బహుమతి లభించేయి ఎం. ఏ. కి.

మరికొన్నాళ్లకే ఢిల్లీలో రసాయన శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ప్రతిభావంతులందరితోపాటు ఎం. ఏ.కి ఆహ్వానం వొచ్చింది. స్వభావరీత్యా అతను వెళ్లడానికిష్టపడలేదు. విద్యార్థులు, మిత్రులు, తల్లిదండ్రులు, మందార అంతా ఎంతో వొత్తిడి చేసేరు వెళ్లమని. ఇక తప్పలేదు. వెళ్లేడు.

అక్కడ అతనికి మిత్రులు కాని, చివరికి పరిచయస్తులు కాని ఎవరూ లేరు. ప్రతినిధులందరితోపాటు ఎం. ఏ.కి కూడ ఒక హోటల్లో ఒక గది ఏర్పాటు చేసేరు. మర్నాటి నుంచీ సమావేశాలు ప్రారంభమవుతాయి.

సాయంత్రం సుమారు ఏడు గంటలయింది. గదిలో లైటుకింద కుర్చీలో కూర్చొని పుస్తకం చూస్తూ నోట్సు రాసుకుంటున్నాడు. వరండాలోని లైటు కాంతి మూలంగా తనకి ఎదురుగావున్న గోడమీద ఒక పెద్ద నీడ పడింది. అది నీలం రంగులో వున్నట్టనిపించింది. చటుక్కున వరండా వైపు చూసేసరికి ఎవరో మనిషి గాఢమైన నీలం రంగు సూటు వేసుకొని, బూట్లు చప్పుడు చేసుకుంటూ చకచకా వెళ్లిపోయేడు.

సరే ఎవరో అనుకున్నాడు; తిరిగి పుస్తకం చూస్తున్నాడు. నీలం సూటు అటెంచి యిటు తిరిగొచ్చి, గబగబ గదిలో ప్రవేశించేడు.

'హలో ఎం. ఏ. ! నువ్వు వొచ్చేవని ఇప్పుడే తెలిసింది. కన్‌గ్రాట్స్ ! డాక్టరేటు తీసుకున్నావుట. వెరీగ్లాడ్. ఎక్కడ పని చేస్తున్నావూ ? ఏమిటి కథ ?' గలగల గచ్చపొద దులిపినట్టు నవ్వుతూ అన్నాడు జోషీ.

చటుక్కున కుర్చీలోంచి లేచేడు ఎం. ఏ. జోషీ రెండు చేతులూ పట్టుకున్నాడు.

'రా — కూర్చో ! ఎన్నాళ్లకి కలిశాం ! చాలా సంతోషం. కాఫీ తాగుతావా ? పాలా ?' ఆప్యాయంగా అడిగేడు ఎం. ఏ.

'అంతేనా ! ఏదో కానీ ! నువ్వు మాత్రం మజ్జిగ కంటిన్యూ చేస్తున్నావనుకుంటాను' వెకాశ్యంగా అన్నాడు జోషీ.

ఎం. యస్‌సి. ప్యాసయాక జోషీ ఒక పెద్ద ఎరువుల కంపెనీలో ఆఫీసరుగా చేరేడు. అదృష్టం కలిసొచ్చింది. పై దేశాలకు వెళ్లేడు. డాక్టరేట్ తీసుకొన్నాడు. తిరిగి అదే కంపెనీలో టెక్నికల్ డైరెక్టరయ్యాడు.

'ఈ లాడ్జి బాగులేదు. మా కంపెనీ గెస్ట్‌హౌస్‌కి పోదాం పద. నీకేం బెంగ అక్కర్లేదు.

మీ రెసెప్షన్ కమిటీకి వివరాలు తెలియజేస్తాను. యింక లే !' అన్నాడు జోషి.

'అలా కాదు. ఈ రెండు రోజుల సమావేశాలూ కానీ. తప్పకుండా నీ దగ్గిర ఒకరోజు వుండే వెళతాను' సర్దిచెప్పేడు ఎం. ఏ.

జోషీ వెళ్లేడు. రెండు రోజుల సమావేశాలూ ముగిసేయి. ఎం. ఏ. వుపన్యాసం సభలో ఎంతో ప్రశంసల నందుకుంది.

మర్నాటి ఉదయం ఎం. ఏ. తన గదిలో కూర్చొని ఏదో చదువుతున్నాడు.

ఉదయం ఏడయేసరికల్లా జోషీ ప్రత్యక్షం అయేడు.

'రెడీయేనా ? పోదాం లే.'

'క్షమించు.'

'నో నో !'

'వినుమరీ ! ఇవాళ తొమ్మిదింటికి పాటియాలా నుంచివొచ్చిన డాక్టర్ రాయ్ నా దగ్గిరకొస్తానన్నాడు. వుండమని చెప్పేడు. ఎలా కాదనగలను చెప్పూ ? అంచేత సాయంత్రం నీ దగ్గిరకొస్తాను. మరోలా అనుకోకు. ఇబ్బంది లేకుంటే ఎవరినైనా పంపించు. లేకపోతే అడ్రసు చెప్పు నేనే వొస్తాను.' సవినయంగా అన్నాడు ఎం. ఏ.

'ఓ. కే. నేనే వొస్తా సాయంత్రం ఆరింటికి. రెడీగా వుండు.'

జోషీ వెళ్లేడు. రాయ్ వొచ్చేడు. కొంతసేపు మాటాడి వెళ్లిపోయేడు.

సాయంత్రం ఆరయింది. జోషీ కారు పంపేడు. ఎం. ఏ. కారెక్కి వెళ్లేడు.

అల వైకుంఠ పురంబులో అన్నట్టు అదో పెద్ద బంగళా. పాలరాతితో తీర్చిదిద్దినట్టుంది. అందులో ఒకవైపున చివారనొక గది. గదిలో ప్రవేశించి ఎం. ఏ ఆశ్చర్యపోయేడు. కాంతివంతమైన నీలి బల్బులతో, ఆకుపచ్చని కర్టెన్లు, ముఖమల్ తివాసి అతి ప్రశాంతంగా వుంది వాతావరణం. అందులో మధ్య ఒక రౌండు టేబిలుంది. చుట్టూ కుర్చీలు. కుర్చీలమీద నలుగురు కూర్చున్నారు. అంతా అదోమాదిరిగా వున్నారు. మంచి నిషాలో వున్నారు.

ఎం. ఏ ని చూడగానే జోషీ గబగబా వొచ్చి, అతని చెయ్యి పట్టుకొని తీసికెళ్లి వాళ్లకి పరిచయం చేసేడు. ఆ వాతావరణం ఎం. ఏ కి చాలా యిబ్బంది కలిగించింది. కాని ఏం చేస్తాడు ? అంతా తమలో కలవమని ఎం. ఏ ని ఎంతో మొహమాట పెట్టేరు— బలవంతపెట్టేరు — ఒత్తిడి చేసేరు. చాలావరకూ నిభాయించుకొచ్చేడు. చివరకి జోషీ ఎం. ఏ మీద మత్తుమందు జల్లి మధు గీతోపదేశం చేసేడు. ఆమాయకుడు కాలుజారి కిందపడ్డాడు.

రెండు రోజులలా గడిచేయి. వారం రోజులు శెలవు కోరుతూ ఎం. ఏ. తన కాలేజీ ప్రిన్సిపాల్‌కి ఉత్తరం రాసేడు. ఆ వారం రోజులలో ఎం. ఏ. మధు గీతార్థసారాన్ని బాగా అనుభవించేడు. తిరిగి వచ్చేశాడు. ఆ స్మృతుల ప్రాబల్యానికి ఎం. ఏ. తల వంచేశాడు.

ఒకనాడు ఎం. ఏ. కాలేజీ నుంచి చాలా ఆలస్యంగా ఇంటికొచ్చేడు. మందార అతనికోసం ఎదురు చూస్తోంది. తలుపు కొట్టేడు. గబగబ వెళ్లి తలుపు తీసింది మందార. ఏం యివ్వాళ ఇంత ఆలస్యం అని ఆవిడ అడుగుతూంది. అతను జంకుతూ లోపల అడుగు పెడుతున్నాడు. అతని దగ్గిరికెళ్లేసరికి ఏదో మత్తువాసన కొట్టింది. మందార ఆశ్చర్యపోయింది. అతను కొంచెం తూలిపోబోయాడు. భయంగానే అతన్ని పట్టుకుంది మందార.

ఆ కథ రోజూ అలా కంటిన్యూ అవుతూంది. మందార ప్రాధేయపూర్వకంగా బతిమాలింది, ఏడ్చింది — మొత్తుకుంది. కాని మారిపోయిన అతనిలో మరి మార్పురాలేదు. తను తన స్వాధీనం లోంచి తప్పిపోయేడు. శృతి మించింది, అదే వరస. క్రమంగా తండ్రికి, తల్లికి ఈ సంగతి తెలిసిపోయింది. వాళ్లు రాతితో కొట్టబడ్డ మట్టికుండల్లా బద్దలైపోయారు.

ప్రకృతి - పరమాత్మ

బాలభానుని బంగారు
మరీచి మాలికలందు,

గాలికి గలగలలాడు
హరిత వర్ణ పత్రాలయందు,

అందముగా అరవిరిసిన
సుగంధ సుమాలయందు,

హాయిని గూర్చుచు వీచు
మంద మందానిలమందు,

కాంచవచ్చును కరుణామయుని
కమనీయ ముఖము,

ఆలకింపదగు అనంతుని
ఆనందకర వాక్కులు.

— వేంపాటి సోమరాజు

కాలం ఆట్టే గడవకుండానే అబ్బులు బెంగతో కన్నుమూసేడు. తల్లి మంచాన పడ్డది.

మితిమీరిన ఈ దురలవాటు మూలంగా ఎం. ఏ. ఆరోగ్యం అతివేగంగా దెబ్బతింది. ఈ ఆకర్షణచేత బంధింపబడ్డ అతన్ని మదిరా తపస్వులైన అతని స్నేహితులు నిత్యం ఉత్సాహపరుస్తూనే వుండేవారు.

'మాష్టారూ ! మీరెలా అయిపోయారో చూసుకున్నారా ? నా మాట మన్నించి, నేటి నుంచీ ఆ త్రోవనపోకుండా నాతో రండి. నా మాట వినండి మేష్టారూ ?' ప్రాధేయపూర్వకంగా బతిమాలేడు అతని ముఖ్యశిష్యుడు రామేశం.

ఎం. ఏ. ఒక నవ్వు నవ్వేడు దీనంగా —

అతని ఆరోగ్యం ఏమీ బాగులేదు. రామేశం ఒక డాక్టర్ని తీసుకొచ్చి చూపించేడు. డాక్టరు అతన్ని పరీక్ష చేసేడు. ఉదరకోశం పూర్తిగా చెడిపోయింది. నరాలు పటుత్వాన్ని కోల్పోయేయి.

డాక్టరు యివతలకొచ్చేడు. రామేశం కూడా వొచ్చేడు.

'ఇంక చెప్పడానికేం లేదు. ఒకటి రెండు రోజులకంటె వ్యవధిలేదు' అంటూ వెళ్లిపోయేడు డాక్టరు.

రామేశం లోపలికివెళ్లి మందారకి లేని ధైర్యం చెప్పేడు.

రాత్రి పన్నెండు దాటింది ఎం. ఏ. ఆఖరి శ్వాస విడిచిపెట్టేడు. అక్కడేవున్న రామేశం మరో ఇద్దరు స్నేహితులు మందారను అతికష్టంమీద ఓదార్చి ఆపదలో ఆదుకున్నారు.

మాష్టారు ఓ వేడి నిట్టూర్పు విడిచేరు.

నేనన్నాను తిరిగి —

దూరాభారంలో వుండటం నుంచి నేను చాలా కాలంవరకూ ఎం. ఏ.ని కలుసుకోలేకపోయాను. ఏదో ఆఫీసు పనిమీద మా ప్రాంతం వెళ్లేను. అసలు బయల్దేరేముందే ఒకసారి మా వూరు వెళ్లి ఎం. ఏ.ని కలుద్దామని అనుకున్నాను. కలెక్టరు ఆఫీసుకెళ్లేసరికి నాకు చిరపరిచితుడైన రామేశం తండ్రి కనిపించేడు. మాటల సందర్భంలో ఎం. ఏ. ప్రసక్తి వొచ్చింది. అప్పుడు చెప్పేడు అతను ఎం. ఏ. గురించి తన కొడుకు చెప్పిన వివరాలన్నీ.

నాకు మనస్సు మనసులో లేదు. వెంటనే పని ఆపి మా వూరు చేరేను. రిక్షా ఎక్కి వూరికి మొదల్లోనే వున్న సత్రం ప్రక్కనేవున్న పెద్ద వీధిలోని చిన్న సందులోకి వెళ్లి ఎం. ఏ. యిల్లు చేరుకున్నాను. తలుపు వేసివుంది. ఎవర్ని పిలవాలి? ఎలా పిలవాలి? ఎన్నో ఆలోచనలు ఎన్నో సందేహాలు. చివరికి తలుపు తట్టేను. మెల్లగా తలుపు తెరుచుకుంది.

ముక్కలేని ఆ చక్కదనాల చుక్క మొహం మీద విషాదచ్ఛాయలలముకున్నాయి. నేనేం అడగాలి! ఆవిడేం జవాబు చెప్పాలి. నేనో నిట్టూర్పు విడిచేను. ఆవిడ రెండు బాష్పకణాలు రాల్చింది. ఆవిడ ఒక కుర్చీ చూపించింది. నేనచేతనంగా నించున్నాను. అప్పుడు ఆవిడే అంది —

'మీ ఫ్రెండు వెళ్లిపోయారు. చావు బతుకుల మధ్యనున్న వాళ్లని బతికించడం కోసం ఆఖరి వైద్యంగా ఏదో ఆశతో గొంతులో గరళం పోస్తారని అంటారు. కాని మీ ఫ్రెండు గొంతులో బలవంతాన గరళం పోసి చంపేరు వారి స్నేహితులు. పెద్దలూ, పిన్నలూ, పురుషులూ, స్త్రీలూ ఎంతోమంది భయంకరమైన ఈ ప్రవాహంలోపడి కొట్టుకుపోతూంటే ఎందరిని అనగలం ! ఎవరిని ఆపగలం ! చెప్పండి' అంటూ రెండు కన్నీటిబొట్లు రాల్చింది ఆ మందభాగ్యురాలు.

నేను కుంగిన హృదయంతో ఆవిడ దగ్గిర శెలవు తీసుకున్నాను.

'మాష్టారూ నే వెళ్లివస్తా' అన్నాను. ఆయన తలదించుకొనే నాతో వీధి గుమ్మం వొచ్చేరు.